TGTEL/26/A6780

# స్పందన

తెలుగు దినపత్రిక

సంపుటి :01 | సంచిక :14 | పేజీలు 8 వెల : 5 | ఆదివారం 27 సెప్టెంబర్ 2026



## టీచర్లకు టెట్ టెన్షన్ ఔట్.. అక్టోబర్ 1న నోటిఫికేషన్!



## పర్యాటకాభివృద్ధికి సాంకేతిక బాట

### భారీ పెట్టుబడులే ప్రభుత్వ లక్ష్యం

### ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో మంత్రి జూపల్లి

"డిజి టల్ అజెండా – కృత్రిమ మేధతో పర్యాట క రంగానికి కొత్త రూపు" అనే అంశంతో శిల్పారామంలో నిర్వహించిన ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర పర్యా టక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పా ల్గొన్నారు.

హైదరాబాద్, సెప్టెంబర్ 26: ఉప ముఖ్యమంత్రి భట్టి విక్ర మార్కతో కలిసి హాజరైన మంత్రి తెలం గాణ పర్యాటక రంగ భవిష్యత్ కార్యాచర ణపై వివరించారు. రాష్ట్రానికి ఉన్న చారి త్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, ప్రకృతి సంపదలను ప్రపంచానికి మరింత చేరువ చేసే దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. తెలంగాణలో హైదరాబాద్ తరువాయి 2 వ పేజీలో..



# ఆర్థిక సంస్కరణల రూపశిల్పి

భావితరాలకు స్ఫూర్తిగా ఏర్పాటు



## మన్మోహన్ సింగ్ విగ్రహం ఆవిష్కరణ

### ఆర్థిక సంస్కరణల రూపశిల్పికి ఘన నివాళి

### విప్రో కూడలిలో విగ్రహాన్ని ఆవిష్కరించిన రేవంత్

### ప్రముఖ న్యాయవేత్తలు, ప్రజాప్రతినిధుల హాజరు

హైదరాబాద్, సెప్టెంబర్ 26: హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లోని విప్రో కూడలిలో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ విగ్రహాన్ని శనివారం ఘనం గా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్వోన్నత న్యాయస్థానం మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ, మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి, మాజీ ఆర్థిక సలహాదారు మోహన్ గురుస్వామి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, తరువాయి 2 వ పేజీలో..



## ఐలమ్మ తెగువకు సలాం.. కేసీఆర్ ఘన నివాళి!

హైదరాబాద్, సెప్టెంబర్ 26

: చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఘనంగా నివాళు లర్పించారు. తెలంగాణ తెగు వకు.. ధిక్కార స్వరానికి ఐలమ్మ నిలువెత్తు రూపమని కొనియాడారు. రాచరిక వ్యవస్థను ధైర్యంగా ఢీకొని రైతాంగ హక్కుల కోసం పోరాడిన ధీర వనిత అని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన పోరాట యోధురాలని అన్నారు. కోర్టుల ద్వారా న్యాయం పొందుతూ ప్రజాస్వామిక నిబద్ధ తను చాటారని గుర్తుచేశారు.

ఐల మ్మ పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శ మన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహించే సంప్రదాయానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. మహిళలు, రైతులు, సబ్బండ కులాల అభ్యున్నతికి పలు పథకాలు అమ లు చేశామని కేసీఆర్ పేర్కొన్నారు.



# పాకిస్థాన్‌లో ఆత్మాహుతి దాడి

### పోలీసు తనిఖీ కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకున్న ఉగ్రవాదులు

పాకిస్థాన్‌లో మరోసారి ఉగ్రవాదులు మారణహోమం సృష్టించారు. ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని దేరా ఇస్మాయిల్ ఖాన్ జిల్లాలో శనివారం జరిగిన ఆత్మాహుతి దాడిలో కనీసం 11 మంది ప్రాణాలు కోల్పోగా, 30 మందికి పైగా గాయపడ్డారు.

- 11 మంది మృతి, 30 మందికి పైగా గాయాలు
- ఖైబర్ పఖ్తుంఖ్వాలో భద్రతా దళాల అప్రమత్తత
- దాడికి బాధ్యత స్వీకరించిన ఉగ్రసంస్థ

ఇస్లామాబాద్, సెప్టెంబర్ 26 :

గాయపడిన వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని స్థానిక అధికారులు తెలిపారు. (మిగతా 2వ పేజీలో)



## జల భద్రతపై చర్చల ముగింపు

### నాలుగు రోజులపాటు సదస్సు నిర్వహణ.. వాతావరణ అనుకూల జల నిర్వహణపై దృష్టి

### నిపుణులు, విధాన రూపకర్తల విస్తృత చర్చలు.. న్యూఢిల్లీలో ఘనంగా ముగిసిన సదస్సు

దేశ రాజధాని న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించిన తొమ్మిదవ భారత అంతర్జాతీయ జల వారోత్సవం ఘనంగా ముగిసింది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగిన ముగింపు కార్యక్రమంలో దేశ, విదేశాలకు చెందిన పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26: వాతావరణ మార్పుల నేప థ్యంలో జల వనరుల పరిరక్షణ, సమర్థ నిర్వహణ, భవి ష్యత్ సవాళ్లను ఎదుర్కొనే మార్గాలపై ఈ సదస్సులో విస్తృత చర్చలు జరిగాయి. సెప్టెంబర్ 22 నుంచి 25 వరకు నిర్వహించిన ఈ అంతర్జాతీయ కార్యక్రమం "వాతావరణ పరిస్థితులకు తరువాయి 2 వ పేజీలో...

## ఢిల్లీ విమానాశ్రయంలో ఉగ్రవాద నిరోధక మాక్ డ్రిల్

### అత్యవసర పరిస్థితుల నిర్వహణ సామర్థ్యాల పరీక్ష



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26: ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయం లో ఉగ్రవాద ముప్పులను సమర్థవంతంగా ఎదుర్కొనే లక్ష్యంతో సంయుక్త ఉగ్రవాద నిరోధక మాక్ డ్రిల్ నిర్వహించారు. అత్య వసర పరిస్థితుల్లో వివిధ సంస్థల ప్రతిస్పందన సామర్థ్యాలను పరీక్షించడం, పరస్పర సమన్వయాన్ని బలోపేతం చేయడం, భద్రతా వ్యవస్థల సన్నద్ధతను తరువాయి 2 వ పేజీలో...

## ఆమ్రాబాద్‌లో రాత్రి వాహనాల నిషేధం



నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 26 :

వన్యప్రాణుల సంరక్షణతో పాటు రహదా రులపై వాహనాల రాకపోకల కారణంగా జంతువులకు ఎదురవుతున్న ప్రమాదాలను నివారించేందుకు ఆమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలో రాత్రివేళ వాహనాల రాకపోకలపై అటవీ శాఖ కఠిన ఆంక్షలు అమలు చేయాల ని నిర్ణయించింది. టైగర్ రిజర్వ్ ప్రాంతాల్లో వన్యప్రాణుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ ఈ చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపా రు. టైగర్ రిజర్వ్‌లోని కోర్ ప్రాంతాలు, క్రిటిక ల్ టైగర్ హ్యాబిటాట్ (మిగతా 2వ పేజీలో)

స్పందన
తెలుగు దినపత్రిక

## నేటి రాశి ఫలాలు

**మేషం:** ఉద్యోగంలో అనుకూలమైన మార్పులు చోటుచేసుకుంటాయి, పై అధికారుల నుండి ప్రశంసలు అందుకుంటారు. కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతారు. చేపట్టిన ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి, నూతన కార్యాలకు శ్రీకారం చుడతారు.

**వృషభం:** ఆర్థిక పరిస్థితి చాలా మెరుగ్గా ఉంటుంది, నూతన వస్తువులు లేదా గృహోపకరణాలు కొనుగోలు చేసే అవకాశం ఉంది. ఆరోగ్యం పట్ల కొద్దిగా శ్రద్ధ వహించడం మంచిది. తోబుట్టువుల నుండి ఆశించిన మద్దతు లభిస్తుంది.

**మిథునం:** పని ఒత్తిడి ఎక్కువగా ఉన్నప్పటికీ పట్టుదలతో పనులను సకాలంలో పూర్తి చేస్తారు. వ్యాపారంలో భాగస్వాములతో మాట్లాడేటప్పుడు తొందరపాటు పనికిరాదు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది, దైవదర్శనాలు చేసుకుంటారు.

**కర్కాటకం:** సమాజంలో మీ గౌరవ మర్యాదలు పెరుగుతాయి, అనుకోని విధంగా ఆకస్మిక ధనలాభం కలుగుతుంది. మిత్రులతో కలిసి విందు వినోదాలలో పాల్గొంటారు. దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న పనులు సజావుగా సాగుతాయి.

**సింహం:** సమాజంలో నూతన పరిచయాలు ఏర్పడతాయి, ఇవి భవిష్యత్తులో మీ వ్యాపార అభివృద్ధికి ఎంతగానో తోడ్పడతాయి. ముఖ్యమైన పనులలో విజయం సాధిస్తారు. కోపాన్ని నియంత్రించుకోవడం వల్ల బంధాలు దెబ్బతినకుండా ఉంటాయి.

**కన్య:** వృత్తి ఉద్యోగాల్లో బదిలీలు లేదా పదోన్నతల సూచనలు కనిపిస్తున్నాయి. ఆర్థిక ఇబ్బందులు చాలా వరకు తొలగిపోయి ఆదాయం నిలకడగా ఉంటుంది. కుటుంబంలో ప్రశాంత వాతావరణం ఉ ంటుంది, ఆరోగ్యం సహకరిస్తుంది.

**తుల:** చేపట్టిన పనులు కొంత నెమ్మదిగా సాగుతాయి, కాబట్టి ఓర్పుతో వ్యవహరించడం అవసరం. అనవసర ఖర్చులు పెరగకుండా చూసుకోవాలి. ముఖ్యమైన విషయాల్లో కుటుంబ పెద్దల సలహాలు తీసుకోవడం వల్ల మేలు జరుగుతుంది.

**వృశ్చికం:** మీరు పడిన శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. పాత మిత్రులను అనుకోకుండా కలుసుకోవడం వల్ల మనస్సుకు ఎంతో ఆనందం కలుగుతుంది. ఆరోగ్యం స్థిరంగా ఉంటుంది, నూతన పెట్టుబడులు పెట్టడానికి అనుకూలమైన రోజు.

**ధనస్సు:** వృత్తి, వ్యాపారాలలో ఆశించిన అభివృద్ధి, ఆకస్మిక లాభాలు ఉంటాయి. బంధువుల నుండి ఒక శుభవార్త వింటారు. ఇంట్లో సంతోషకరమైన, ఉత్సాహభరితమైన వాతావరణం నెలకొంటుంది, ప్రయాణాలు కలిసివస్తాయి.

**మకరం:** అనవసర వివాదాలకు, ఇతరుల విషయాలకు దూరంగా ఉండటం మంచిది. కార్యాలయంలో సహోద్యోగులతో చిన్నపాటి విభేదాలు వచ్చే సూచనలున్నాయి. ఖర్చుల విషయంలో బడ్జెట్ ప్రకారం నడుచుకోవడం ఎంతైనా అవసరం.

**కుంభం:** వృధా ప్రయాణాలు చెయ్యవలసి వస్తుంది. దీర్ఘకాలిక ఋణ భారం పెరుగుతుంది. ఇంటా బయటా ఊహించని సమస్యలు కలుగుతాయి. దైవదర్శనాలు చేసుకుంటారు. వృత్తి, వ్యాపారాలు అంతగా అనుకూలించవు. సంతాన అనారోగ్యం విషయంలో జాగ్రత్త వ్యవహరించాలి. సోదరులతో స్వల్ప వివాదాలు ఉంటాయి.

**మీనం:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు కలుగుతాయి. ఆప్తులతో శుభాకార్యాలలో పాల్గొంటారు. చేపట్టిన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. ఆకస్మిక ధనలాభ సూచనలున్నవి. విద్యార్థులు పోటీ పరీక్షలలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభలు అందుకుంటారు. దైవ చింతన పెరుగుతుంది.





# పర్యాటకాభివృద్ధికి సాంకేతిక బాట

మొదటి పేజీ తరువాయి

వారసత్వ కట్టడాల నుంచి రామప్ప దేవాలయం వరకు, వరంగల్, యాదాద్రి, భద్రాచలం, నాగార్జునసాగర్, సోమశిల, నల్లమల అరణ్యాలు, జలపాతాలు వంటి అనేక పర్యాటక కేంద్రాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. దేశీయ, విదేశీ పర్యాటకులను ఆకర్షించే అన్ని రకాల అవకాశాలు రాష్ట్రంలో ఉ న్నాయని, వాటిని సమర్థవంతంగా అభివృద్ధి చేయడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పర్యాటక రంగాన్ని రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో కీలక భాగస్వామిగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు.

తెలంగాణ పర్యాటక విధానం 2025-30 ద్వారా తొలుత పదిహేను వేల కోట్ల రూపాయల పెట్టుబడులను ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, అయితే ఇప్పుడు ఆ లక్ష్యాన్ని యాభై వేల కోట్ల రూపాయలకు పెంచామని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో ఐదు లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా దేశంలోనే అగ్రగామి పర్యాటక రాష్ట్రంగా తెలంగాణను నిలబెట్టాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని వివరించారు. విధానం అమల్లోకి వచ్చిన తొలి ఏడాదిలోనే ఇరవై రెండు వేల నూట డెబ్బై నాలుగు కోట్ల రూపాయల పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చినట్లు తెలిపారు. పర్యాటక రంగంలో ప్రభుత్వ పెట్టుబడులతో పాటు ప్రైవేటు భాగస్వామ్యాన్ని కూడా మరింత విస్తరించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ప్రజా-ప్రైవేటు భాగస్వామ్య విధానంలో పలు ప్రాజెక్టులను అభివృద్ధి చేయనున్నామని చెప్పారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, వసతి సౌకర్యాల విస్తరణ, సేవల నాణ్యత పెంపుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు.

కృత్రిమ మేధ, డిజిటల్ వేదికలు, సమాచార విశ్లేషణ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా పర్యాటకులకు మరింత మెరుగైన సేవలు అందించవచ్చని మంత్రి వివరించారు. ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించడం, పలు భాషల్లో సమాచారాన్ని అందించడం, చారిత్రక కట్టడాలను డిజిటల్ రూపంలో పరిచయం చేయడం, ప్రత్యక్ష అనుభూతిని కలిగించే సాంకేతిక వేదికలను అభివృద్ధి చేయడం సాధ్యమవుతుందని చెప్పారు. ఈ దిశగా తెలంగాణ పర్యాటక వెబ్‌సైట్‌ను కూడా పునరూపకల్పన చేస్తున్నట్లు వెల్లడించారు. పర్యాటక రంగం ద్వారా యువత, మహిళలు, కళాకారులు, మార్గదర్శకులు, ఆతిథ్య రంగ సిబ్బంది, రవాణా రంగ నిర్వాహకులు, స్థానిక వ్యాపారులకు విస్తృత అవకాశాలు లభిస్తాయని మంత్రి తెలిపారు. పర్యాటక పరిశ్రమ, స్థానిక సమాజాలు, సాంకేతిక రంగం, ఇతర భాగస్వామ్య సంస్థల సహకారంతో తెలంగాణ పర్యాటక రంగాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.

## ఢిల్లీ విమానాశ్రయంలో ఉగ్రవాద నిరోధక మాక్ డ్రిల్

మొదటి పేజీ తరువాయి

మెరుగుపరచడం ఈ విన్యాసం ప్రధాన ఉద్దేశ్యంగా అధికారులు తెలిపారు. ఈ మాక్ డ్రిల్‌లో కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం సిబ్బందితో పాటు ఢిల్లీ పోలీసులు, జాతీయ భద్రతా దళం, బాంబు నిర్వీర్య దళాలు, విమానాశ్రయ నిర్వహణ సంస్థలు, ప్రత్యేక భద్రతా విభాగాలు, అత్యవసర వైద్య సేవల బృందాలు, అగ్నిమాపక సిబ్బంది తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. వివిధ అత్యవసర పరిస్థితులను ప్రతిబింబించేలా విన్యాసాలను నిర్వహించారు.

విమానాశ్రయ ప్రాంగణంలో ఉగ్రవాద ముప్పు తలెత్తినట్లయితే తీసుకోవాల్సిన చర్యలు, ప్రయాణికుల భద్రత, అనుమానాస్పద వస్తువుల గుర్తింపు, ప్రమాదకర పరిస్థితుల నియంత్రణ వంటి అంశాలపై ప్రత్యేకంగా సాధన చేపట్టారు. భద్రతా బలగాల స్పందన వేగం, సమాచార మార్పిడి విధానాలను కూడా పరీక్షించారు. విన్యాసంలో భాగంగా అత్యవసర వైద్య సేవలు, అగ్నిమాపక చర్యలు, ప్రయాణికుల తరలింపు ప్రక్రియలను ప్రదర్శించారు. వివిధ విభాగాలు ఒకే వేదికపై కలిసి పనిచేసే విధానాన్ని పరిశీలించి అవసరమైన సూచనలు అందించారు. ఇలాంటి విన్యాసాలు వాస్తవ పరిస్థితుల్లో సమర్థవంతమైన స్పందనకు దోహదపడతాయని అధికారులు పేర్కొన్నారు.

దేశంలోని కీలక విమానాశ్రయాల భద్రతను మరింత పటిష్టం చేయడంలో ఇలాంటి సంయుక్త విన్యాసాలు ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక భద్రతా ప్రమాణాలతో పాటు మానవ వనరుల సన్నద్ధత కూడా సమానంగా అవసరమని పేర్కొన్నారు. ఈ మాక్ డ్రిల్ విజయవంతంగా ముగియడంతో విమానయాన భద్రత, సంస్థల మధ్య సమన్వయం, అత్యవసర పరిస్థితుల నిర్వహణ సామర్థ్యాలు మరింత బలోపేతమయ్యాయని అధికారులు వెల్లడించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి విన్యాసాలను నిరంతరం నిర్వహిస్తూ భద్రతా ప్రమాణాలను మరింత మెరుగుపరుస్తామని తెలిపారు.

## ఆర్థిక సంస్కరణల రూపశిల్పికి సత్కారం

మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశం గర్వించదగ్గ మహనీయుడని పేర్కొన్నారు. ఆర్థిక రంగంలో ఆయన అందించిన సేవలు భారతదేశ అభివృద్ధి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. రిజర్వు బ్యాంకు గవర్నర్‌గా, కేంద్ర ఆర్థిక మంత్రిగా, ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ దేశానికి విశేష సేవలు అందించారని గుర్తుచేశారు.

పీవీ నరసింహారావు నాయకత్వంలోని ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పనిచేసిన మన్మోహన్ సింగ్ దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించడంలో కీలక పాత్ర పోషించారని ముఖ్యమంత్రి తెలిపారు. సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ విధానాల ద్వారా భారత ఆర్థిక వ్యవస్థకు కొత్త దిశను చూపారని పేర్కొన్నారు. దేశ అభివృద్ధికి ఆయన చేసిన కృషి భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన అనేక సంస్థలు సేవలందిస్తున్న హైదరాబాద్ ఆర్థిక ప్రాంతంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సముచితమని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కూడా డాక్టర్ మన్మోహన్ సింగ్ కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నిర్ణయానికి సంబంధించిన చారిత్రక గుర్తింపును విగ్రహ ప్రాంగణంలో పొందుపరిచినట్లు తెలిపారు.విద్యా హక్కు చట్టం, జాతీయ ఉపాధి హామీ చట్టం, భూసేకరణ మరియు పునరావాస చట్టం వంటి కీలక నిర్ణయాలు దేశ సామాజిక అభివృద్ధికి దోహదపడ్డాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. భూమిలేని పేదలకు కూడా హక్కులు కల్పించే విధంగా తీసుకొచ్చిన సంస్కరణలు ఆయన దూరదృష్టికి నిదర్శనమని అన్నారు. దేశ అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ సేవలకు గుర్తింపుగా ఆయనకు భారత రత్న పురస్కారం ప్రకటించాలని ప్రధానిని కోరుతున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. అలాగే ఆయన పేరుతో దేశ రాజధానిలో విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. మన్మోహన్ సింగ్ విగ్రహాన్ని ఆవిష్కరించడం ముఖ్యమంత్రిగా తనకు గర్వకారణమని పేర్కొంటూ ఆయనకు ఘన నివాళులు అర్పించారు.

## జల భద్రతపై చర్చల ముగింపు

మొదటి పేజీ తరువాయి

అనుగుణమైన జల నిర్వహణ" అనే అంశంపై కేంద్రీకృతమైంది. వివిధ దేశాల విధాన రూపకర్తలు, ప్రభుత్వ అధికారులు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు, పరిశోధకులు, విద్యావేత్తలు, పరిశ్రమల ప్రతినిధులు, జల వనరుల నిపుణులు, యువ శాస్త్రవేత్తలు పాల్గొని జల భద్రతకు సంబంధించిన సవాళ్లు, పరిష్కారాలపై అభిప్రాయాలు పంచుకున్నారు. ముగింపు కార్యక్రమంలో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ మాట్లాడుతూ, వాతావరణ మార్పుల ప్రభావం పెరుగుతున్న తరుణంలో జల వనరుల సమర్థ వినియోగం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వాలు, నిపుణులు, విద్యాసంస్థలు, పరిశ్రమలు, యువత ఒకే వేదికపై కలిసి చర్చించేందుకు ఈ సదస్సు అవకాశాన్ని కల్పించిందన్నారు. జల భద్రత సాధనలో భాగస్వామ్య విధానం ఎంతో అవసరమని ఆయన వివరించారు. సదస్సులో భాగంగా రెండో భారత అంతర్జాతీయ పరిశుభ్రత, తాగునీటి సదస్సు కూడా నిర్వహించారు. గ్రామీణ తాగునీటి సరఫరా, పారిశుధ్య సేవల విస్తరణ, ప్రజారోగ్య పరిరక్షణ, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల సాధన వంటి అంశాలపై ప్రత్యేక సమావేశాలు జరిగాయి. వివిధ రాష్ట్రాల అనుభవాలు, విజయవంతమైన నమూనాలను కూడా ప్రతినిధులు ప్రదర్శించారు. జల వనరుల సంరక్షణలో సాంకేతికత వినియోగం, వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పరిరక్షణ, పట్టణ ప్రాంతాల్లో నీటి నిర్వహణ, వ్యవసాయ రంగంలో నీటి సమర్థ వినియోగం వంటి అంశాలపై నిపుణు లు తమ పరిశోధన ఫలితాలను వివరించారు. భవిష్యత్‌లో నీటి కొరతను ఎదుర్కొనేందుకు వినూత్న పరిష్కారాల అవసరాన్ని నొక్కిచెప్పారు. నాలుగు రోజుల పాటు సాగిన ఈ అంతర్జాతీయ సదస్సు జల వనరుల నిర్వహణకు సంబంధించి కొత్త ఆలోచనలు, విధాన సూచనలకు వేదికగా నిలిచింది.

## పోరాటం స్ఫూర్తిదాయకం

మొదటి పేజీ తరువాయి

పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ పోరాటం కేవలం వ్యక్తిగత హక్కుల కోసం సాగిన ఉద్యమం కాదని, అది సామాజిక న్యాయం కోసం జరిగిన ప్రజా పోరాటమని ముఖ్యమంత్రి వివరించారు. సామాజిక వివక్ష, దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా ఆమె చూపిన ధైర్యసాహసాలు ప్రజల్లో చైతన్యం నింపాయని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఆమె పాత్ర చారిత్రాత్మకమని గుర్తు చేశారు. దోపిడీ శక్తులకు ఎదురొడ్డి నిలిచిన చాకలి ఐలమ్మ అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని ముఖ్యమంత్రి కొనియాడారు. మహిళల సాధికారత, సామాజిక సమానత్వం, న్యాయం కోసం ఆమె చూపిన మార్గం నేటికీ ప్రాసంగికంగానే ఉ ందన్నారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం సమాజం బాధ్యత అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజా ఉద్యమాల చరిత్రలో చాకలి ఐలమ్మకు విశిష్ట స్థానం ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. అన్యాయానికి ఎదురొడ్డి నిలబడే ధైర్యం, హక్కుల కోసం పోరాడే సంకల్పం ఆమె జీవితం ద్వారా స్పష్టమవుతాయని అన్నారు. ప్రజల హక్కుల సాధనలో ఆమె చూపిన అంకితభావం తరతరాలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## ఆత్మాహుతి దాడి బీభత్సం

(మొదటి పేజీ తరువాయి)

దాడి జరిగిన వెంటనే ప్రాంతమంతా భయాం దోళనలకు గురైంది. డేరా ఇస్మాయిల్ ఖాన్ జిల్లాలోని దరాబిందా ప్రాంతంలో ఉన్న పోలీసు తనిఖీ కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ దాడి జరిగినట్లు భద్రతా వర్గాలు వెల్లడించాయి. పేలుడు పదార్థాలతో నింపిన వాహనంలో వచ్చిన ఆత్మాహుతి దుండగుడు తనిఖీ కేంద్రం సమీపానికి చేరుకున్న వెంటనే వాహనాన్ని పేల్చివేశాడు. పేలుడు తీవ్రతకు తనిఖీ కేంద్రం పరిసర ప్రాంతాలు దద్దరిల్లి పోయాయి. పలు వాహనాలు, భవనాలు దెబ్బతినగా భారీగా ఆస్తి నష్టం సంభవించింది. ఘటన జరిగిన వెంట నే సహాయక బృందాలు, భద్రతా సిబ్బంది అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వైద్య సిబ్బంది అత్యవసర పరిస్థితిని దృష్టిలో ఉ ంచుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నందున మరణాల సంఖ్య పెరిగే అవకాశాన్ని అధికారులు కొట్టిపారేయలేదు. ఈ దాడికి పాకిస్థానీ తాలిబన్‌గా పిలువబడే తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ సంస్థ బాధ్యత స్వీకరించింది. ఘటన అనంతరం భద్రతా బలగాలు దాడి జరిగిన ప్రాంతాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. పేలుడుకు ఉ పయోగించిన వాహనం, పేలుడు పదార్థాల స్వరూపం, దాడికి సహకరించిన వ్యక్తుల వివరాలపై దర్యాప్తు ప్రారంభించారు.

## రాత్రి వాహనాల నిషేధం

మొదటి పేజీ తరువాయి

ప్రాంతాల మీదుగా వెళ్లే రహదారులపై రాత్రి సమయంలో వాహనాల రాకపోకలను నియంత్రించాలని సుప్రీంకోర్టు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. సూర్యాస్తమయం నుంచి సూర్యోదయం వరకు అత్యవసర సేవలకు సంబంధించిన వాహనాలను మినహాయించి ఇతర వాహనాలను అనుమతించవద్దని స్పష్టం చేసింది. ఈ ఆదేశాల అమలులో భాగంగా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. అటవీ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం రాత్రి 9 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు సాధారణ వాహనాల రాకపోకలకు అనుమతి ఉ ండదు. ఈ సమయంలో అత్యవసర వైద్య సేవలు, అంబులెన్సులు, ఇతర అత్యవసర విధుల్లో ఉన్న వాహనాలకు మాత్రమే అనుమతి కల్పించనున్నారు. మిగిలిన వాహనాలను రిజర్వ్ అటవీ ప్రాంతాల్లోకి అనుమతించబోమని అధికారులు స్పష్టం చేశారు.రాత్రివేళల్లో రహదారులపై సంచరించే పులులు, చిరుతలు, జింకలు, అడవి పందులు తదితర వన్యప్రాణులు వాహనాల ఢీకొనడంతో ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని అటవీ అధికారు లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వన్యప్రాణుల సహజ జీవనానికి ఆటంకం కలగకుండా రాత్రి వేళల్లో వాహనాల నియంత్రణ అవసరమైందన్నారు.

స్పందన
తెలుగు దినపత్రిక

# జర్నలిస్టుల సంక్షేమమే ప్రధాన లక్ష్యం

- పటాన్‌చెరులో జర్నలిస్టు యూనియన్ ల నూతన కార్యవర్గాల ఏకగ్రీవ ఎన్నిక
- టీయూడబ్ల్యూజే- హెచ్ 143 అధ్యక్షుడిగా ధూళిపాళ్ల రాఘవరెడ్డి..
- ప్రధాన కార్యదర్శిగా అంతారం మహేష్‌గౌడ్
- తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు యూనియన్ అధ్యక్షుడిగా గోకర్ శేఖర్‌గౌడ్.. ప్రధాన కార్యదర్శిగా చింతల రామకృష్ణ






**పటాన్‌చెరు, సెప్టెంబర్ 26, (స్పందన):**

జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమం, వృత్తిపరమైన హక్కుల పరిరక్షణకు పటాన్‌చెరు నియోజకవర్గ జర్నలిస్టులు మరో అడుగు ముందుకేశారు. నియోజకవర్గ పరిధిలోని జిన్నారం, గుమ్మడిదల, అమీన్‌పూర్, పటాన్‌చెరు, రామచంద్రాపురం ప్రాంతాలకు చెందిన జర్నలిస్టులు సమష్టిగా నూతన కార్యవర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీయూడబ్ల్యూజే–హెచ్ 143 పటాన్‌చెరు నియోజకవర్గ నూతన కార్యవర్గ అధ్యక్షుడిగా ధూళిపాళ్ల రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అంతారం మహేష్‌గౌడ్ ఎన్నిక కాగా.. తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు యూనియన్ నియోజకవర్గ అధ్యక్షుడిగా గోకర్ శేఖర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా చింతల రామకృష్ణ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన జర్నలిస్టులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పదవులను అలంకారప్రాయంగా కాకుండా జర్నలిస్టుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం బాధ్యతగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గ పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, అవసరమైన సందర్భాల్లో రాష్ట్ర, జిల్లా కమిటీల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. జర్నలిస్టుల వృత్తిపరమైన సమస్యలు, హక్కుల పరిరక్షణ, సంక్షేమ అంశాల్లో అందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని నూతన కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు. జర్నలిస్టుల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేయడంతోపాటు, వృత్తిలో ఎదురయ్యే సమస్యలపై సమష్టిగా స్పందిస్తామని తెలిపారు. ప్రతి జర్నలిస్టు భాగస్వామ్యంతో యూనియన్ లను మరింత పటిష్టంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కమిటీ నాయకులకు, జిల్లా కమిటీ నాయకులకు నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ జర్నలిస్టుల కోసం నిరంతరం అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిన్నారం, గుమ్మడిదల, అమీన్‌పూర్, పటాన్‌చెరు, రామచంద్రాపురం ప్రాంతాలకు చెందిన జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జహీరాబాద్ పట్టణంలో భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనోత్సవం...

## పాల్గొన్న ఎంపీ సురేష్‌శెట్కార్... కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చంద్రశేఖర్...

## రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఉజ్వల్ రెడ్డి...

**జహీరాబాద్ సెప్టెంబర్ 25 (స్పందన)**

పట్టణంలో సార్వజనిక్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ వినాయక నిమజ్జన మహోత్సవ వేడుకలు శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్‌కుమార్ శెట్కార్, ఇంచార్జ్ చంద్రశేఖర్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సిద్ధం ఉజ్వల్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ విఘ్నేశ్వరుని దివ్య ఆశీస్సులతో జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన కమిటీ సభ్యులను అభినందించారు. ఈ వేడుకల్లో సిడిసి ఛైర్మన్ ముబీన్, మున్సిపల్ ఛైర్మన్ యునూస్, జహీరాబాద్, న్యాల్కల్ మండల, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి. నర్సింహారెడ్డి, భాస్కర్ రెడ్డి, నరేష్ గౌడ్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ శిరీష సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు బి.శ్రీనివాస్ రెడ్డి, కండెం నర్సింహులు, శ్రీకాంత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ మంకాల్ సుభాష్, యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు శ్రీధర్ రెడ్డి, ఖాజామియా, జమిలాలోద్దిన్, అరుణ్ కుమార్, నిజాం, అక్రం, జహీంగిర్, అతిక్, ఇర్మియ ప్రజా ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బహుజనుల కోసం బంధుకులు పట్టి...

- సమానత్వం కోసం పోరాడిన వీరనారి ఐలమ్మ ..
- ఆ మహనీయుల స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం..
- నీలం మధు ముదిరాజ్..
- చిట్కుల్ లో ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు..




**పటాన్ చెరు, సెప్టెంబర్ 26, (స్పందన):**

పెత్తందారుల చేతిలో అణిచివేయబడ్డ వర్గాలకు తిరుగుబాటు తత్వాన్ని నేర్పించి, ప్రతిఘటించే పోరాటానికి స్ఫూర్తిగా నిలిచిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. శనివారం చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని చిట్కుల్ లోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర మొత్తం త్యాగధనుల అమరత్వమేనని ఆ మహనీయుల ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రశ్నించే తత్వం అలవడిందన్నారు.
నిజాం నిరంకుశ పాలనలో శిథిలమైపోయిన బతుకులను బాగు చేయడానికి వెట్టి చాకిరికి వ్యతిరేకంగా దొరలు జమీందారుల చేతుల్లో బానిసలుగా మగ్గుతున్న బహుజనులకు స్ఫూర్తినిస్తూ నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. ఆనాడు బహుజనుల కోసం పోరాటం చేసిన ఆ మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు పంచాలనే సంకల్పంతో వీరనారి సబ్బండ వర్గాల ప్రతినిధి చాకలి ఐలమ్మ కాంస్య విగ్రహాన్ని చిట్కుల్ లో ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు.
ఆ మహనీయుల త్యాగఫలంతో వారు ఇచ్చిన స్ఫూర్తితో సిద్ధించిన తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ మహనీయుల ఆశయాల కనుగుణంగా పరిపాలన కొనసాగిస్తుందన్నారు. ఆ మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించాలని సంకల్పంతో హైదరాబాద్ లోని మహిళా యూనివర్సిటీ కి చాకలి ఐలమ్మ పేరుని పెట్టి ఆ వీరనారికి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గుర్తింపు ఇచ్చిందన్నారు.
రేవంతన్న స్ఫూర్తితో సబ్బండ, బడుగు బలహీన వర్గాల హక్కులకే పోరాడుతూ వారి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మున్సిపల్ ఛైర్మన్ మోతె సుమలత, కౌన్సిలర్స్ సంగన్నగారి గోపాల్, దస్తగిరి, వెంకటేష్, ఆంజనేయులు, మాజీ సర్పంచ్ సుంకరి రవీందర్, మాజీ పిఏసిఎస్ ఛైర్మన్ పొట్టి నారాయణ రెడ్డి, నర్సింగ్ యాదవ్, రజక సంఘం సభ్యులు చాకలి సత్యనారాయణ, చాకలి బాబు, చాకలి అర్జున్,చాకలి యాదయ్య, చాకలి రవి, చాకలి కిషోర్, చాకలి చందు, రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐ రంగంలో పెట్టుబడులు దేశానికి ముందడుగు : నిర్మలా సీతారామన్

కృత్రిమ మేధ రంగంలో పెట్టుబడులు దేశ భవిష్యత్తుకు ముందడుగు అవుతుం దని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. అన్నీ రంగాల్లో డిజిటల్ వ్యవస్థకు పెద్దపీట వేయాలని పిలుపునిచ్చారు. బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొని ఆమె మాట్లాడారు. “కృత్రిమ మేధతో పాటు సెమీకండక్టర్లు, క్వాంటమ్ టెక్నాలజీ రంగాలకు దేశం భారీగా నిధులు కేటాయించాల్సిన అవసరం ఉంది. సాంకేతికతను అందిపుచ్చుకోవడానికి అవసరమైన శిక్షణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల్లో కూడా ఏఐ వినియోగం పెరగాలి. అన్ని రంగాల్లోనూ సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకుంటే, భారత ఆర్థిక వృద్ధి రేటు 10 శాతాన్ని దాటడం సాధ్యమే. టెక్నాలజీని ఆధారంగా చేసుకుని మరిన్ని రంగాల్లో స్టార్టప్ కంపెనీలు ఆవిర్భవించాలి” అని ఆమె పిలుపునిచ్చారు.

# రసాయన శాస్త్రంలో ప్రేరణ లూంబాకు పీహెచ్.డీ.

**పటాన్ చెరు, సెప్టెంబర్ 26, (స్పందన):**



హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని ప్రేరణ లూంబా డాక్టరేట్ కు అర్హత సాధించారు. ‘అమ్మోనియా, ఎసిటిలీన్ కోసం మెటల్–ఆర్గానిక్ ఫ్రేమ్ వర్కు (మీఫ్), కోవలెంట్ ఆర్గానిక్ ఫ్రేమ్ వర్కు (జూఫ్) పదార్థాల సంశ్లేషణ, లక్షణాల పరిశీలన, గది ఉష్ణోగ్రత వద్ద వాయువును గుర్తించే పనితీరు’పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ ఎం.ఎస్. సురేంద్ర బాబు శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. అమ్మోనియా, ఎసిటిలీన్ వంటి ప్రమాదకరమైన వాయువులను సున్నితంగా, ప్రత్యేకంగా గుర్తించడం కోసం, పోరస్ మెటల్–ఆర్గానిక్ ఫ్రేమ్ వర్కులు (ఎంవోఎఫ్ లు), కోవలెంట్ ఆర్గానిక్ ఫ్రేమ్ వర్కులు (సీవోఎఫ్ లు) రూపకల్పన, అభివృద్ధిపై ఆమె డాక్టరల్ పరిశోధన కేంద్రీకృతమై ఉందని తెలియజేశారు. ఈ అధ్యయనం, షిఫ్ బేస్–ఉత్పన్న, మెటల్–డోప్డ్ ఫ్రేమ్ వర్కుల యొక్క అసాధారణమైన సెన్సింగ్ పనితీరు, స్థిరత్వం, ఎంపిక సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుందన్నారు. పర్యావరణ పర్యవేక్షణ, పారిశ్రామిక భద్రత, ప్రజారోగ్యంలో వీటికి వినియోగిస్తున్నట్టు తెలిపారు. ఈ పరిశోధనలో, నిర్దిష్ట వాయువులను గుర్తించడం కోసం అ(ంణూ) ఖఅఅ జశీ(ంణూ) మీఫీం, బహుళ లోహ కేంద్రాలు కలిగిన అధిక–ఎంట్రోపీ ఎంవోఎఫ్ లు, జింక్–డోప్డ్ సీవోఎఫ్ ల అభివృద్ధి ఉన్నాయన్నారు. అధునాతన డీఎఫ్టీ అధ్యయనాలు ఈ పదార్థాల మెరుగైన సెన్సింగ్ విధానాలను, ఎలక్ట్రానిక్ లక్షణాలను మరింతగా ధృవీకరించాయని వివరించారు. డాక్టర్ లూంబా సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా, రసాయ శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పరిశోధనకు ఆమె చేసి గణనీయమై కృషిని అభినందించినట్టు తెలిపారు. డాక్టరేట్ పరిశోధన అంతటా అంకితభావంత మార్గనిర్దేశనం చేయడంతో పాటు సలహాలు అందించినందుకు ప్రొఫెసర్ ఎం.ఎస్. సురేంద్ర బాబును కూడా ప్రశంసించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రెండు లక్షల ఐదు వేలకు లడ్డూను దక్కించుకున్న....

## - టిఆర్ఎస్ నేత సాయికుమార్ రెడ్డి

**పటాన్ చెరు, సెప్టెంబర్ 26, (స్పందన):**



పటాన్ చెరు పట్టణ కేంద్రంలో ఓ వినాయక మండపం వద్ద నిర్వహించిన వేలంపాటలో టిఆర్ఎస్ నేత, కల్వకుంట్ల కవిత అనుచరుడు వై.సాయి కుమార్ రెడ్డి 2లక్షల 5 వేలకు లడ్డూను డివిజన్ కేంద్రంలో శుక్రవారం రాత్రి శ్రీనగర్ కాలనీలోని జై గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ లడ్డూ వేలంలో వై.సాయి కుమార్ రెడ్డి రెండు లక్షల ఐదు వేల ఐదు వందల యాభై ఐదు రూపాయలకు దక్కించుకోవడంతోపాటు గత నాలుగు సంవత్సరాలు సైతం వరుసగా లడ్డును దక్కించుకున్నాడు. 2023లో ఒక లక్ష పది వేలు, 2024లో తొంభై ఐదు వేలు, 2025లో ఒక లక్ష ఇరవై మూడు వేల రూపాయలకు దక్కించుకొని హ్యాట్రిక్ సాధించడం విశేషం. దాంతో పాటు శుక్రవారం జరిగిన వేలం పాటలో రెండు లక్షల ఐదు వేల ఐదు వందల యాభై ఐదు రూపాయలకు లడ్డూను దక్కించుకొని, తన రికార్డును తానే బద్దలు కొట్టడం విశేషం. ఈ సందర్భంగా సాయికుమార్ రెడ్డి మాట్లాడుతూ..
గణపయ్యపై ఉన్న భక్తి, నమ్మకంతోనే ప్రతి ఏడాది వేలంలో పాల్గొంటున్నానని తెలిపారు. గణపయ్య ఆశీస్సులతో పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.



# ఏఐతో మోసగించి.. ఇటలీ బ్యాంకుకు రూ.1000కోట్ల కుచ్చుటోపి

కేటుగాళ్లు ఏఐని ఉపయోగించి.. ఓ బ్యాంకుకు రూ.వేల కోట్లు కుచ్చుటోపి వేశారు. సీనియర్ ఎగ్జిక్యూటివ్‌గా నమ్మించి రూ.1034 కోట్లు కొల్లగొట్టిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ భారీ మోసం ఇటలీలోని అతిపెద్ద ప్రైవేట్ బ్యాంకు ఇంటెసా శాన్‌పాలోలో చోటుచేసుకున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇంతకీ ఏం జరిగిందంటే..? ఇటలీలో అతిపెద్ద బ్యాంకు ఇంటెసా శాన్‌పాలో సంబంధిత విభాగమైన ఫిడ్యూరమ్ మాజీ ఛైర్మన్ పావోలో మోలెసినిని ఫిబ్రవరిలో కేటుగాళ్లు బురిడీ కొట్టించారు. ఇంటెసా శాన్‌పాలో సీఈఓ కార్లో మెస్సీనాలా నమ్మబలికి ఏఐ వాయిస్ క్లోనింగ్ సృష్టించి ఫోన్ కాల్ చేశారు. దీంతో మాజీ ఛైర్మన్ పావోలో ఇదంతా నిజమనుకొని.. విదేశీ ఖాతాల్లోని నిధులను ట్రాన్స్‌ఫర్ చేయాలని తన ఫైనాన్స్ విభాగాన్ని ఆదేశించారు. అనుమానాస్పద లావాదేవీలను ఫిడ్యూరమ్ సంస్థ వెంటనే గుర్తించి.. తక్షణమే విదేశాల్లోని బ్యాంకులను, సిబ్బందిని అలర్ట్ చేసినట్లు సదరు కథనాలు తెలిపాయి. ఈ చర్యల వల్ల దాదాపు రూ.570 కోట్ల నగదును రికవరీ చేయగలిగారు. కానీ, మిగతా మొత్తం పలు విదేశీ ఖాతాల్లోకి బిట్‌కాయిన్, ఇతర క్రిప్టోకరెన్సీలుగా మారిపోవడంతో వాటిని గుర్తించలేకపోయినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోంది.

స్పందన
తెలుగు దినపత్రిక







# వయసుపై వస్తున్న రూమర్స్‌కు వైష్ణవి చైతన్య చెక్

హైదరాబాద్, సెప్టెంబరు 25 :

టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ వైష్ణవి చైతన్య తన వయసుపై వస్తున్న రూమర్స్‌కు చెక్ పెట్టారు. యూట్యూబర్‌గా కెరీర్ ప్రారంభించిన ఆమె షార్ట్ ఫిలింస్, వెబ్ సిరీస్‌ల ద్వారా గుర్తింపు తెచ్చుకున్నారు. అనంతరం సినిమాల్లోకి అడుగుపెట్టి 'అల వైకుంఠపురములో', 'రంగ్ దే', 'టక్ జగదీష్', 'వరుడు కావలెను' వంటి చిత్రాల్లో సహాయక పాత్రల్లో నటించారు. 'బేబీ' సినిమాతో హీరోయిన్‌గా అరంగేట్రం చేసిన వైష్ణవి.. ఆ చిత్రంతో ఒక్కసారిగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ తర్వాత 'లవ్ మీ', 'జాక్' చిత్రాల్లో కథానాయికగా నటించారు. ఇటీవల ఆనంద్ దేవరకొండతో కలిసి 'ఎపిక్' సినిమాలో కనిపించారు. సెప్టెంబరు 11న విడుదలైన ఈ సినిమా ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందన అందుకుంది. 'ఎపిక్' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న వైష్ణవిని యాంకర్ ఆమె వయసుపై ప్రశ్నించారు. వికీపీడియాలో తన వయసు 32 ఏళ్లుగా ఉందని, అయినప్పటికీ 25 ఏళ్ల అమ్మాయిలా కనిపిస్తున్నారని.. అందుకు కారణం ఏమిటని అడిగారు.

# కొత్త సినిమా కోసం రిషబ్ శెట్టి ఓపెన్ కాస్టింగ్ కాల్

హైదరాబాద్, సెప్టెంబరు 25 :

'కాంతార' సినిమాతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న నటుడు, దర్శకుడు రిషబ్ శెట్టి కొత్త సినిమా కోసం ఓపెన్ కాస్టింగ్ కాల్ ప్రకటించారు. తన నిర్మాణ సంస్థ రిషబ్ శెట్టి ఫిల్మ్స్ ఆధ్వర్యంలో తెరకెక్కనున్న కొత్త ప్రాజెక్ట్‌లో నటించేందుకు కొత్త ప్రతిభను ఎంపిక చేయనున్నారు. ఈ సినిమాకు సంబంధించిన ఆడిషన్లు అక్టోబరు 2న బెంగ ళూరులోని విజయా కాలేజీలో నిర్వహించనున్నారు. పురుషు లకు 20 నుంచి 65 ఏళ మహిళలకు 20 నుంచి 60 ఏళ్ల వయోపరిమితిని నిర్ణయించారు. నటనపై ఆసక్తి ఉన్నవారు ఈ అవ కాశాన్ని వినియోగించుకోవాలని చిత్రబృం దం సూచిం చింది. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ జీవిత విశేషాలు, వ్యక్తిగత వివరాలు, గతంలో చేసిన పనులకు సంబం ధించిన వివరాలు లేదా లింకులను ు పంపవచ్చు. విభిన్న పాత్రలకు సరిపోయే కొత్త ముఖాలను ఎంపిక చేయను న్నట్లు రిషబ్ శెట్టి తన అధికారిక సామాజిక మాధ్యమ ఖాతా ద్వారా వెల్లడించారు. సినిమా రంగం లోకి అడుగుపెట్టాలని కలలు కంటున్న కొత్త నటీనటులకు ఈ ఆడిషన్స్ మంచి వేదికగా మార నున్నాయి. అర్హతలు, ఎంపిక ప్రక్రియ, ఇతర వివరాల కోసం రిషబ్ శెట్టి అధికారిక సామాజిక మాధ్యమ ఖాతాల్లో వచ్చే సమాచారాన్ని గమనిం చాలని నిర్వాహ కులు సూచించారు.

# 'రంభ ఊర్వశి మేనక' ఓటీటీలోకి వచ్చేసింది

హైదరాబాద్, సెప్టెంబరు 25 :

కామెడీ సినిమాలతో ప్రేక్షకులను అలరించే అల్లరి నరేష్ మరోసారి వినోదాత్మక కథతో వచ్చిన చిత్రం 'రంభ ఊర్వశి మేనక'. చంద్ర మోహన్ చింతాడ దర్శకత్వం వహించిన ఈ సినిమాను రాజేష్ దండా, ప్రసాద్ నిమ్మకాయల సంయుక్తంగా నిర్మించారు. సెప్టెంబరు 4న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం తాజాగా ఓటీటీలోకి అందుబాటులోకి వచ్చింది. థియేటర్లలో విడుదలైన మూడు వారాల తర్వాత 'రంభ ఊర్వశి మేనక' అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ ప్రారంభించింది. తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళ భాషల్లోనూ సినిమాను వీక్షించే అవకాశం కల్పించారు. దీంతో థియేటర్లలో సినిమా చూడలేకపోయిన ప్రేక్షకులు ఇప్పుడు ఇంటి నుంచే చూసే అవకాశం లభించింది. సామాజిక అంశాలను ఫాంటసీ అంశాలతో మేళవిస్తూ ఈ చిత్రాన్ని రూపొందించారు. అల్లరి నరేష్ కామెడీ టైమింగ్‌తో పాటు విభిన్నమైన కథలను ఎంచుకునే నటుడిగా గుర్తింపు తెచ్చుకు న్నారు. ఈ సినిమాలోనూ వినోదంతో పాటు ఫాంటసీ అంశాలను జోడించి ప్రేక్షకు లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. అయితే థియేట ర్లలో విడుదలైన సమయం లో సినిమాకు ఆశించిన స్థాయిలో స్పందన రాలేదని సినీ వర్గాల్లో చర్చ జరిగింది. కథనం, ఫాంటసీ అంశాలు ప్రేక్షకులను ఏ మేరకు ఆకట్టుకున్నాయన్న దానిపై మిశ్రమ స్పందన వ్యక్తమైంది. ఇప్పుడు ఓటీటీలో అందుబాటులోకి రావ దంతో ఈ సినిమాకు కొత్త ప్రేక్షకుల నుంచి ఎలాంటి ఆదరణ లభిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. ఈ చిత్రంలో అల్లరి నరేష్‌తో పాటు రాశి సింగ్, ప్రిషా సింగ్, విష్ణుప్రియ, సురభి, వీకే నరేష్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఫాంటసీ, వినోదం, సామాజిక అంశాలను మేళవించిన ఈ సినిమా ఓటీటీ ప్రేక్షకులను ఏ మేరకు ఆకట్టుకుంటుందో చూడాలి.

# 'సిగ్మా'లో మంచి ఎమోషనల్ క్యారెక్టర్

హైదరాబాద్, సెప్టెంబరు 25 :

సందీప్ కిషన్ హీరోగా జేసన్ సంజయ్ దర్శకత్వంలో తెరకెక్కిన 'సిగ్మా' చిత్రంలో ఫరియా అబ్దుల్లా కథానాయికగా నటించారు. లైకా ప్రొడక్షన్స్ పతాకంపై సుభాస్కరన్ నిర్మించిన ఈ సినిమా అక్టోబరు 2న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఫరియా మీడియాతో మాట్లాడారు. 'సిగ్మా'లో తాను రేడియో జాకీ పాత్రలో కనిపిస్తానని ఫరియా తెలిపారు. తన పాత్రలో అన్ని రకాల భావోద్వేగాలను చూపించే అవకాశం లభించిందని చెప్పారు. యాక్షన్, అడ్వెంచర్, కామెడీ అంశాలతో రూపొందిన ఈ చిత్రాన్ని కుటుంబంతో కలిసి హాయిగా చూడొచ్చని పేర్కొన్నారు. సందీప్ కిషన్‌తో కలిసి సినిమా చేయాలని చాలా కాలంగా అనుకుంటున్నామని, చివరకు 'సిగ్మా'తో ఆ అవకాశం వచ్చిందని ఫరియా వెల్లడించారు. దర్శకుడు జేసన్ సంజయ్ జూమ్ కాల్‌లో కథ చెప్పారని, కథ విన్న తర్వాత ఆయన వయసు అడిగితే 24 ఏళ్లని చెప్పారని గుర్తుచేసుకున్నారు.

తొలి సినిమా అయినప్పటికీ జేసన్ ఎంతో స్పష్టత, విజన్‌తో చిత్రాన్ని తెరకెక్కించారని ఫరియా ప్రశంసించారు. సూపర్‌స్టార్ విజయ్ కుమారుడనే భావన ఆయనలో ఏమాత్రం కనిపించదని, చాలా వినయంగా, స్నేహపూర్వకంగా ఉంటారని అన్నారు. 'సిగ్మా' లాంటి మంచి ప్రాజెక్ట్‌తో తమిళ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టడం ఆనందంగా ఉ ందని, తమన్ అందించిన నేపథ్య సంగీతం, పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని ఫరియా పేర్కొన్నారు.







# మధురైలో ధనుష్ 'డి-56' ప్రారంభం

హైదరాబాద్, సెప్టెంబరు 25 :

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నటిస్తున్న తాజా చిత్రం 'డి-56' మధురైలో పూజా కార్యక్రమాలతో లాంఛ నంగా ప్రారంభమైంది. 'లబ్బర్ పందు' సినిమాతో గుర్తింపు తెచ్చు కున్న యువ దర్శకుడు తమిళరసన్ పచము త్తు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తు న్నారు. ఈ సినిమాతో ధనుష్ మరో వైవిధ్యమైన పాత్రలో కనిపించ నున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో ధనుష్‌కు జోడీగా ప్రీతి ముకుం దన్ నటించ నున్నారు. లెజెండరీ కమెడియన్ వడివేలు, ఎస్.జె. సూర్య, 'ఉరియడి' ఫేమ్ విజయ్ కుమార్ తదిత రులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. భిన్న తరాలకు చెందిన నటులు ఒకే సినిమాలో నటిస్తుం డటంతో ఈ చిత్రంపై ఇప్పటికే ఆసక్తి నెలకొంది. యువ సంగీత దర్శకుడు సాయి అభ్యాంకర్ సంగీతం అంది స్తున్నా రు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫైమ్‌మార్క్ ప్రొడక్షన్స్ సంస్థలు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తు న్నాయి. మధురైలో ప్రారం భోత్సవ కార్యక్రమం పూర్తవడంతో త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ మొదలుకానుంది. సినిమాకు సంబం ధించిన కథ, విడుదల తేదీ తదితర వివరాలను చిత్రబృందం త్వరల ో వెల్లడించ నుంది. మరోవైపు ధనుష్ నటిం చిన 'ఓం' చిత్రం నవంబర్‌లో థియే టర్లలో విడుదలకు సిద్ధమవు తోంది. ఒకవైపు తన సినిమాల విడుదలకు సన్నద్ధ మవుతూనే.. మరోవైపు కొత్త ప్రాజెక్టులను ప్రారంభిస్తూ ధనుష్ వరుస చిత్రాలతో బిజీగా కొనసాగుతున్నారు.

Printed, Published, Owned by Md Nazeer Ahmed, Published from 5-8-124/231, Narayana Reddy colony, Sangareddy, Telangana 502001 Printed At Saketh Printers SY. No. 212, Trinetra Complex, Veerabadra Nagar, Sangareddy, Telangana 502001,RNI NO TGTEL26/A6780